క్లుప్తంగా

బొండపల్లి తహసీల్దార్‌గా హనుమంతురావు



తహసీల్దార్ హనుమంతురావుకు స్వాగతం పలుకుతున్న రెవెన్యూ సిబ్బంది

బొండపల్లి: మండల తహసీల్దార్‌గా ఎస్.హనుమంతురావు బాధ్యతలు ఆదివారం స్వీకరించారు. విజయనగరంలోని ఆర్డీ ఓ కార్యాలయ ఏఓగా విధులు నిర్వహించిన ఈయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. తహసీల్దార్‌కు ఆర్ఐ సతీష్‌కుమార్, సీని యర్ సహాయకులు సత్యనారాయణ, సిబ్బంది స్వాగతం పలికారు.

మెగా వైద్యశిబిరం



శిబిరంలో సేవలందిస్తున్న వైద్యసిబ్బంది

వేపాడ: మండలంలోని బానాది గ్రామంలో అనిల్ నీరుకొండ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం మెగాఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.శిబిరంలో 322 మందికి వైద్యులు వివిధ వైద్య పరీక్షలు చేసి, అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారని శిబిరం ఆర్గనైజర్ కండిపల్లి రమేష్ తెలిపారు. వైద్యులు టి.వి.రమణనాయక్, మనోజ్‌కుమార్, జ్యోత్స్న, శశిప్రీతమ్, దీపక్ చంద్ర తదితరులు సేవలందించారు.

దేవాలయాలను పరిరక్షించుకుందాం

చీపురుపల్లి: పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న హిందూ దేవాలయాలను పరిరక్షించుకుందామని ఉత్తరాంధ్ర ధర్మ ప్రచా ర ప్రముఖ్ పాగిరి సూర్యనారాయణ అన్నారు. పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో అయోధ్య అక్షిత అభియాన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండ లాల్లో అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి సత్సంగాలు ఏర్పాటు చేసి, హిందూ ధర్మ ప్రచారం చేయాలని సూచించారు. మతమార్పిడిలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించడం, దేవాలయాల పరిరక్షణ తదితర కార్యక్రమాలను కమిటీలు చూసుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర ధర్మ ప్రచార సంఘం ప్రతినిధులు లోకనాథం, ఆనందరావు, ప్రేమ్‌కుమా ర్, శంకరరావు, వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్శిల్ కౌంటర్ పరిశీలన



పార్శిల్ కౌంటర్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ అప్పలనాయుడు

కొత్తవలస: స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్‌లోని పార్శిల్ సేవలందించే కౌంటర్‌ను ఏపీఎస్ ఆర్టీసీ జోన్-1 డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ బి.అప్పలనాయుడు ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికు లు, వ్యాపార సంస్థలు ఈ కౌంటర్ ద్వారా కొరియర్ సేవలను పొందవచ్చని చెప్పారు.పార్శిల్ బుకింగ్ సదుపాయా న్ని ప్రయాణికులు వినియోగించు కోవా లని సూచించారు. అనంతరం కార్గో సెక్షన్, బస్సుల ఎమర్జెన్సీ డోర్లను పరిశీ లించారు. ఆయన వెంట నర్సీపట్నం డిపో మేనేజర్ ధీరజ్, తదితరులు ఉన్నారు.

నేడు వైద్యశిబిరం

గజపతినగరం: స్థానిక శ్రీనివాస నర్సింగ్ హోమ్ ఆవరణలో సోమవారం ఉచిత డయాబెటిక్ వైద్య శిబిరం నిర్వహించను న్నట్లు ఆ హాస్పిటల్ నిర్వాహకురాలు బెల్లాన లక్ష్మి నరేన్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రముఖ వైద్యులు, డాక్టర్ బీఎస్సార్ మూర్తి జయంతిని పురస్కరించుకొని ఈశిబిరం ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. ఉదయం 8గంటల నుంచి సుగర్ పరీక్షలు చేస్తామని గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ, తదితర మండలాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

బహువార్షిక పంటలతో నిరంతర ఆదాయం

వేపాడ: ప్రకృతి వ్యవసాయ విధానంలో తక్కువ విస్తీర్ణంలో బహువార్షిక కూరగాయలు, ఆకుకూరల పంటల సాగుతో రైతులు నిరంతర ఆదాయం పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ మండల యాంకర్ రాము అన్నారు. అంకాజోస్యులపాలెంలో రైతు దుంగల దేముడు తన 20 సెంట్ల భూమిలో ప్రకృతి వ్యవసాయ విధానంలో సాగు చేస్తున్న 18 రకాల కూరగయాలు, ఆకుకూరల పంటలను ఆదివారం ఆయన పరిశీలించారు. రైతు దేముడు మాట్లాడుతూ 20 సెంట్ల విస్తీర్ణంలో ఉల్లి, ముల్లంగి, క్యారెట్, వంగ, చిక్కుడు, తోటకూర,పాలకూర, కొత్తిమీర, మిరప, కాలీఫ్లవర్ తదితర ఆకుకూరలు, కాయగూరలు సాగు చేస్తున్నానని చెప్పారు. వీటి విక్రయాల వల్ల పదిహేను రోజులకొకసారి రూ.1,800 నుంచి రూ.2,200 వరకు ఆదాయం వస్తోందని వివరించారు. ఐసీఆర్పీలు డి.దేముడు, హరీష్ పాల్గొన్నారు.

మహిళలకు ఆర్థిక ఆసరా

- సీఎం జగన్ మహిళా పక్షపాతి
- మహిళల ఆర్థికాభివృద్ధే ఆయన లక్ష్యం
- ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం
- వైఎస్సార్ ఆసరా సంబరాల్లో ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎంపీ బెల్లాన



లబ్ధిదారులకు ఆసరా నమూనా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య, ఎంపీ చంద్రశేఖర్



సంబరాలకు హాజరైన మహిళలు

దత్తిరాజేరు: మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక పథకాలు అమలు చేస్తున్నారని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య, విజయనగరం ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నారు. కోమటిపల్లిలో ఆదివారం నిర్వహించిన మండలస్థాయి వైఎస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కు వారు అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని సీఎం జగన్ నెరవేర్చారన్నారు. డ్వాక్రా సంఘా ల సభ్యులకు 2019 ఏప్రిల్ నాటికి బ్యాంకుల్లో ఉన్న అప్పును నాలుగు విడతల్లో చెల్లిస్తామని ప్రతిపక్షనేత హోదాలో జగన్‌మోహన్‌రెడ్డి మాట ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆమాటను నిలబెట్టుకున్నారని చెప్పారు. డ్వాక్రా సంఘాల రుణమాఫీకి సంబంధించి ఇప్పటికే మూడు విడతల్లో మహిళల ఖాతాల్లో డబ్బులు జమచేశా మని, ప్రస్తుతం నాలుగో విడత జమచేశామని చెప్పారు. మండలంలోని 975 సంఘాల్లోని 1,1379 మంది సభ్యులకు నాలుగు విడతల్లో రూ.22.24 కోట్లు అందజేశా మని వివరించారు. డ్వాక్రా సంఘాలకు సంపూర్ణ రుణమాఫీ చేస్తానని 2014 ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చారని, ఒక్కరూపాయి కూడా మాఫీ చేయకుండా నాటి టీడీపీ ప్రభుత్వం మహిళలను మోసం చేసిందని గుర్తు చేశారు. సీఎం జగన్ మహిళా పక్షపాతి అని, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల్లో అధికశాతం మహిళలకే వర్తించేలా పెద్దపీట వేశారన్నారు. పార్టీలకతీ తంగా పేదలందరికీ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. రానున్న ఎన్నికల్లో మహిళలు, పేదలే వైఎస్సార్‌సీపీకి స్టార్ క్యాంపెయినర్లగా పని చేయాలని కోరారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో టీడీ పీ నాయకులు గ్రామాల్లోకి వచ్చి మాయమాటలు చెబుతారని, వారిని నమ్మవద్దని సూచించారు. ఏఎంసీ చైర్మన్ ముత్యాలనా యుడు, ఎంపీపీ గేదెల సింహాద్రి అప్పలనాయుడు, జెడ్పీటీసీ రౌతు రాజేశ్వరి, ఎంపీడీఓ చంద్రకుమారి, వెలుగు ఏపీఎం అచ్యుతరావు, వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు, స్థానిక ఎంపీటీసీ మంత్రి అప్పలనాయుడు, వైస్ ఎంపీపీలు బమ్మిడి అప్పలనా యుడు, మిత్తిరెడ్డి రమేష్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రాపాక కష్ణమూర్తి పాల్గొన్నారు.

నా కూతురికి ఉద్యోగం వచ్చింది



జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన వెంటనే గ్రామసచివాలయ వ్యవస్థను నెలకొల్పి లక్షలమంది ఉద్యోగాలు ఇచ్చారు. నాకుమార్తెకు సచివాలయ వెటర్నరీ అసిస్టెంట్ ఉద్యోగం వచ్చిం ది. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పారదర్శకంగా అందుతున్నాయి. వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా మా డ్వాక్రా సంఘంలోని సభ్యులకు రూ.4.30 లక్షలు అందాయి. నాకు చేయూ త పథకం సహాయం అందింది. నా మనుమరాలికి అమ్మఒడి డబ్బులు వస్తున్నాయి. రైతు భరోసా సహాయం అందింది. స్త్రీనిధి ద్వారా ఇచ్చిన రూ.50 వేలరుణం, పథకాల ద్వారా అందిన ఆర్థిక సహాయంతో చిన్న కిరాణా దుకాణం నడుపుతున్నాను. మా ఆర్థికాభివృద్ధికి ఆసరాగా నిలుస్తున్న సీఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

– రౌతు తౌదమ్మ, పెదమానాపురం

పాలనలో సమూల మార్పులు



మాట్లాడుతున్న ఎంపీ బెల్లాన

పరిపాలనలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సమూల మార్పులు తీసుకువచ్చారని, రాష్ట్రంలో అవినీతి రహిత పాలన సాగుతోందని ఎంపీ బెల్లాన చంద్రశేఖర్ అన్నా రు. గత టీడీపీ పాలనలో పథకాల కోసం ప్రజలు జన్మభూమి కమిటీలకు, టీడీపీ నాయకులకు లంచం ఇచ్చుకోవాల్సి వచ్చేదని గుర్తు చేశారు. నేడు సీఎం జగన్ నెలకొల్పిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు ప్రభుత్వసేవలు పారదర్శకంగా ఇంటి వద్దకే అందుతున్నాయని, పార్టీలతో సంబంధం లేకుండా పథకాలు మంజూరు చేస్తున్నామని, ఏ ఒక్కరి నుంచి ఎవరూ రూపాయి లంచం వసూలు చేసిన సందర్భం లేదన్నారు. ఈ ప్రభుత్వంలో మహిళలకు ఎంతో గౌరవం, స్వేచ్ఛ లభించాయని అన్నారు. వసతి దీవెన, విద్యాదీవెన, అమ్మ ఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత తదితర పథకా లకు సంబంధించిన డబ్బులను నేరుగా అక్కచెల్లమ్మల ఖాతాలకే జమ చేస్తున్నామని చెప్పారు. సంక్షేమం, అభివృద్ధికి సమప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్‌ను ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు.

రూ.3.20 లక్షలు అందాయి...



వైఎస్సార్ ఆసరా పథకంలో భాగంగా మా సంఘం సభ్యులకు నాలుగు విడతల్లో రూ.3.20 లక్షలు అందాయి. నాకు సున్నా వడ్డీ రాయితీ అందింది. అమ్మ ఒడి పథకంలో మాపిల్లలకు ప్రభుత్వం అందిస్తున్న డబ్బులు నా ఖాతాలోనే జమవుతున్నాయి. మహిళల సంక్షేమానికి కృషి చేస్తున్న జగనే మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నాం.

– సుంకరి గంగమ్మ, పాచలవలస

మరుగుదొడ్ల మరమ్మతులకు రూ.4 లక్షలు మంజూరు



జి.అగ్రహారంలో నిరుపయోగ మరుగుదొడ్లను పరిశీలిస్తున్న నాయకులు

చీపురుపల్లి: పట్టణంలోని జి.అగ్రహారంలో నిరుపయోగంగా ఉన్న సామాజిక మరుగుదొడ్లకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకువచ్చేందు కు ఎంపీపీ ఇప్పిలి వెంకటనరసమ్మ మండల పరిషత్ నిధులు రూ.4 లక్షలు మంజూరు చేశారని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంతం, వలిరెడ్డి శ్రీనివాసనాయుడు తెలిపారు. జి.అగ్రహారంలో సామాజిక మరుగుదొడ్లు నిరుపయో గంగా ఉన్నాయని, వాటిని వినియోగంలోకి తీసుకురావాల ని అక్కడి వార్డు మెంబర్ రౌతు పైడిరాజు, మహిళలు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్య ఎంపీపీ దృష్టికి వెళ్లడంతో మరుగుదొడ్ల మరమ్మతు లకు నిధులు మంజూరు చేశారు. సంబంధిత మరుగుదొడ్లను వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ఆదివారం పరిశీలించారు. అలాగే అంగన్‌వాడీ భవ నం నిర్మాణ పనులు మధ్యలోనే నిలిచిపోయాయని, ఇక్కడున్న వాటర్ ట్యాంక్ కూడా పాడైందని మహిళలు వారి దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావుకు వివరించి నిధులు మంజూరు చేయిస్తామని మండల నాయకులు స్పష్టం చేశారు. పతివాడ రాజారావు, కోరు కొండ దాలయ్య, మంగళగిరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఘంటశాలకు ఘనంగా నివాళి



ఘంటసాల విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ శ్రీనివాసరావు, తదితరులు

చీపురుపల్లిరూరల్(గరివిడి): గాన గంధర్వుడు ఘంటశాల వెంకటేశ్వరావు వర్ధంతిని గరివిడిలో ఆదివారం నిర్వహించారు. గరివిడి సహాయ్‌పార్క్ వద్ద ఉన్న ఘంటసాల విగ్రహానికి జెడ్పీటీసీ వాకాడ శ్రీనివాసరావు, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.గాయకులు శ్రీరామరాజు మాస్టారు, ఈ.వెంకటరామయ్యను సన్మానించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఘంటసాల వర్ధంతి నేపథ్యంలో ఈనెల 18న సాయంత్రం 6 గంటలకు గరివిడి సీతారామ కల్యాణమండపంలో ఘంటసాల సంగీత విభావరి నిర్వహించనున్నామని తెలిపారు. సహాయ్‌సంస్థ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాసరావు, గాయకుడు బలగ అప్పారావు, ఉపసర్పంచ్ బమ్మిడి కార్తీక్, డీసీసీబీ డైరెక్టర్ సివ్వుకు కాంతారావు, స్థానికులు పి.కుమార్, రాము, రాంబాబు, శ్రీనివాసరావు, రమణ, ఉమామహేశ్వరరావు, సత్యశ్రీనివాస్,ఆదినారాయణ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



అన్నపూర్ణకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే అప్పలనరసయ్య

గంట్యాడ: మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన బండారు అన్నపూర్ణకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య విజయనగరంలోని తన క్యాంపు ఆఫీస్‌లో ఆదివారం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నపూర్ణ బ్రెయిన్ సంబంధిత సమస్యతో ఆపరేషన్ చేయించుకుందని, వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం అందించాలని సీఎం రిలీఫ్ ఫండ్‌కి సిఫార్సు చేశామని చెప్పారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి స్పందించి రూ. 2 లక్షలు మంజూరు చేశారని పేర్కొన్నారు. జెడ్పీటీసీ వర్రి నరసింహ మూర్తి, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నారాయణమూర్తిరాజు, సర్పంచ్ జాగరపు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కృషి



క్రీడాకారులకు స్పోర్ట్స్ దుస్తులు అందజేస్తున్న జైహింద్‌కుమార్

గంట్యాడ: క్రీడల అభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పీరుబండి జైహింద్‌కుమార్ అన్నారు. 'ఆడుదాం-ఆంధ్రా' రాష్ట్రస్థాయి పురుషుల వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్న జిల్లా జట్టుకు మండలంలోని రామవరంలోని తన నివాసంలో జైహింద్‌కుమార్ ఆదివారం స్పోర్ట్స్ దుస్తులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రభుత్వం 'ఆడుదాం- ఆంధ్రా' క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు రంధిరామునాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ రామసూర్యం పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికీ మేలు చేశాం..



వేపాడ: బానాదిలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

- పార్టీలకతీతంగా అర్హులందరికీ పథకాలు
- 'గ్రామసందర్శన'లో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

వేపాడ: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికీ మేలు జరిగిందని, పార్టీలకతీతంగా పథకాలు అందించామని ఎస్.కోట ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు అన్నా రు. 'గ్రామసందర్శన' కార్యక్రమంలో భాగంగా మండలంలోని బానాది గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. గ్రామ సర్పంచ్ కర్రి యశోద, నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. మహిళలు, వృద్ధులతో ఎమ్మెల్యే మాట్లాడి పథకాలు అందుతున్నాయా లేదా, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నా రు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ పేదల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా, వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే ధ్యేయంగా సీఎం జగన్ అనేక పథకాలు రూపొందించి, అమలు చేస్తున్నారన్నారు. ఇక్కడ అమలవుతున్నన్ని పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కావడం లేదన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, వితం తువులకు సామాజిక పింఛన్‌ను వలంటీర్లు ప్రతి నెలా ఒకటో తేదీన ఉదయాన్నే తలుపు తట్టి అందిస్తున్నారన్నారు. సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని రూ.3 వేలకు పెం చారని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో చేపట్టిన అభివృ ద్ధి పనులను, ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు.గృహాలు, ఇళ్ల స్థలాల మంజూరు, పింఛన్లు, జగనన్న అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతుభరోసా, ఆసరా, చేయూత తదితర పథకాలను గ్రామం లో అర్హులందరికీ అందిం చామన్నారు. గ్రామ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడులో భాగంగా అభివృద్ధి చేశామని, పాఠశాలకు సిమెంట్ రోడ్డు నిర్మించామని, గ్రామంలో ఇంటింటికీ తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామని, జగనన్న లేఅవుట్‌ను ఏర్పాటు చేసి అర్హులకు ఇళ్ల పట్టాలు అందజేసి, గృహాలు మంజూరు చేశామని పేర్కొన్నారు.



వేపాడ: వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడుబండి

గ్రామంలో సచివాలయం ఏర్పాటు చేసి ప్రజలకు ప్రభుత్వ సేవలను చేరువ చేశామని చెప్పారు. ప్రజాసంక్షేమం, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలంతా ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ సత్యవంతుడు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు జగ్గబాబు, జెడ్పీటీసీ ఎస్.అప్పారావు, ఏఎంసీ చైర్‌పర్సన్ కస్తూరి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు నిరు జోగి వెంకటరావు, పలు గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

నేడు భీమాలిలో...

లక్కవరపుకోట: మండలంలోని భీమాలి గ్రామంలో సోమవారం 'గ్రామసందర్శన' కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి సత్యనారా యణ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడంతో పాటు పథకాలను, చేసిన అభివృద్ధిని వివరిస్తారని పేర్కొన్నారు. స్థానిక, మండల ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

ఆధ్యాత్మిక సందడి



కొత్తవలస: పాతసుంకరపాలెంలో బంగారమ్మతల్లి గుడికి ఊరేగింపుగా వెళుతున్న గ్రామస్తులు

కొత్తవలస: మండలంలోని పాతసుంకరపాలెంలో గ్రామదేవత బంగారమ్మతల్లి తీర్థం ఆదివారం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఉదయం అమ్మ వారి గుడికి మేళతాళాలతో చేరుకుని పూజలు చేశారు. అమ్మవారికి చీరలు, పసుపు, కుంకుమ సమర్పించి మొక్కలు చెల్లించుకున్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు పెదిరెడ్ల సూరిబాబు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అభిషేకాలు

చీపురుపల్లి: స్థానిక కనకమహాలక్ష్మి ఆలయంలో ప్రతీ వారం మాదిరిగానే ప్రధాన అర్చకులు ఆరవెల్లి రవిశర్మ ఆధ్వర్యంలో ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు చేశారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఆలయం వద్ద మధ్యాహ్నం దేవస్థానం కమిటీ చైర్మన్ ఇప్పిలి గోవింద, వైస్ చైర్మన్ సూరుకుమార్ నేతృత్వంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట



లక్కవరపుకోట: శ్రీరాంపురంలో అభయాంజనేయ స్వామి ఆలయ ప్రతిష్ట సందర్భంగా పూజలు చేస్తున్న యువకులు

లక్కవరపుకోట: మండలంలోని శ్రీరాంపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో అభయాంజనేయస్వామి విగ్ర హ ప్రతిష్టాపన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు సతీష్‌కుమార్ ఆచార్యులు ప్రత్యేక పూజలు చేశారు. నిర్వాహకులు ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వా మివారి ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. గ్రామానికి చెందిన పాదాలమ్మ బృందం ప్రదర్శించిన కోలాటం ఆకట్టుకుంది. గ్రామానికి చెందిన భక్తులతో పా టు సమీప గ్రామాల ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు.



లక్కవరపుకోట: శ్రీరాంపురంలో కోలాటం ఆడుతున్న మహిళలు



చీపురుపల్లిరూరల్(గరివిడి): గరివిడి వాసవీమాత ఆలయంలో చండీ హోమం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు



చీపురుపల్లి: కనకమహాలక్ష్మికి అభిషేకాలు చేస్తున్న అర్చకులు

చండీ హోమం

చీపురుపల్లిరూరల్(గరివిడి): ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీమాత ఆత్మార్పణ దినోత్సవాన్ని గరివిడి వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. అమ్మవారికి మహిళలు కుంకుమ పూజలు, అభిషేకాలు చేశారు.అనంతరం నగర సంకీర్త న, చండీహోమం నిర్వహించారు.ఆర్యవైశ్య సంఘ ప్రతినిధులు వి.వి.ఎస్.ఎస్.ఎన్.గుప్త, ఎస్.వెంకటరాజు, జె.సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

నగర సంకీర్తన

శృంగవరపుకోట: స్థానిక సత్యసాయి సేవా సమితి సభ్యులు పట్టణంలో ఆదివారం సాయంత్రం నగర సంకీర్తన చేశారు. సత్యసాయి చిత్రపటాన్ని పల్లకిలో ఊరేగిస్తూ, పాటలు ఆలాపన చేశారు. ప్రతీ ఆదివారం నగర సంకీర్తన చేస్తున్నామని సత్యసాయి భక్తులు తెలిపారు.



శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలో నగర సంకీర్తన చేస్తున్న సత్యసాయి భక్తులు